అన్యదేశీయ వర్తకుల్ హరులఁ దెచ్చి
యీనిచో, వారిఁ జేసెడి దేమి మీరు? ౨౦

ఇట్టి మీ చిత్రచర్య సన్నెచ్చరించెఁ
బట్టికం దొల్త మీ పేరు వ్రాయుపనికి,
శీఘ్ర యోచన మొనరించి, దీని దోస
మున్నఁ దగుశిక్ష నాకిం' పెటన్న—నృపుఁడు ॥ ౨౧

సుంత యోచించి, తలయూఁచి, సూరివర్యు
వీరబలుఁ గనియెనె : 'మాటమేర కేఁబులా
హయములను దెచ్చి వర్తకు లప్పగించి
రేని, నీమాట బూటకమే గదోయి!' ౨౨

'అపుడు నేఁ బిచ్చివాఁడ నెట్లగుదు? నీవు
పట్టికను వ్రాసినది సత్యమెట్టు లగును?
దబ్బఱల నాడి పిం వింతదనుకఁ, గాన
దీని నీభావ మేమియో? తెలుపు'—మనఁగ ॥ ౨౩

మీరు వల్కిన యట్టులె, వారు తమదు
మాటఁ దక్కించుకొను నీతిమంతులైన
యపుడు, మీ పేరు పట్టికయందుఁ గొట్టి
వైచి, యచ్చోట వ్రాయుదు వారిపేరు ॥ ౨౪

అనఁగ,—'మజ్జారె! పిచ్చివాఁ డంటి, వింత
వఱకు న, న్నిపుడెటు పిచ్చివారొ వారు?
చెప్పు'—మన, మంత్రి 'తెక తేరఁ జిక్కు—సొమ్ముఁ
దినుచుఁ గూర్చుండ, కట్టి పాలెనయు కతన' ॥ ౨౫

అనుడు, బాదుషా మోమున కలఁతి నగవు
వింత సోయగమును గూర్ప, బీరబలుని
బుద్ధిచాతుర్యమునకు నబ్బురము నొంది,
యతని నుతియించి, తగిన సత్కృతులఁ దనుప ॥ ౨౬

సభ్యులును బీరబలుని ప్రజ్ఞాప్రభావ
మప్పుడు పలు తెఱఁగులఁ గొనియాడి రెంతొ,
'రాజనుమతించినదియు ధర్మ'—మని యెంచి
యనుసరింపను బ్రజయును దానినె ధరిత్రి ॥ ౨౭

(భా॰ సి॰)

నయాపంచనామా

(ఈఁగ : సాలీఁడు)

సాలీఁడు :—

మక్షికము! నాదు సద్మాల మహలు సూడ
నొక్కనాఁడేని రావేమి? —యనుచు నోఁప
ప్రొద్దు పుత్తెము కొంతిసేపు మన ముచట
నూరకయు చుట్టుఁ దిరిగి వేసారనేల? ॥ ౧

'నిగనిగ'ని మించు ముత్యాల సిరుల దినర
సన్నపగు వెండి దారాల జాల రొసఁగ
సమము నాయింటఁ జక్ర చంక్రమణ మలరి
హాయి నొక్కింత మెలఁగరి రమ్మోయి! సకుఁడ! ॥ ౨

ముందు కొండిదినాల 'సిమ్లా' గృహంబు
జడి గుణియునాళ్ళ ఢిల్లి రా కొన్ధవనము
గడగడ వడంకు చలితతతి గణికగృహము
నిడు సుఖము కెచ్చు నామేడ యిచ్చు సుఖము ॥ ౩

బంగరు మలాము రంగు తుళుంగలించు
సంతిపురిఁ జేర నరిగెడునట్టి త్రోవ,
వర్తులంబైన సోపానపంక్తి వఱలు,
ముచ్చటగ దానిపై నెక్కి పోదమిపుడు ॥ ౪

అతిథి మిత్రుఁడవైన నిన్నాదరింప
నెడఁదఁ గౌతూహలమ్ము రేకెత్తె నాకు
అనుమతింపు మదాహ్వాన మమిత కరుణ
విశ్రమింపుము, వింతలఁ బ్రీతిఁ గనుము ॥ ౫

ఈఁగ :—

వందనము లోయి ! నీదు నాహ్వానమునకు,
వలదు, వల, దేను నతిథిఁ గావలదు నీకు,
సుడి దిరిగియుండు నీయింటి యనుగుమెట్లు
నడుగిడిన జీవి వెండియు వెడలు నొక్కొ ! ౬

సాలీఁడు :—

ఎత్తుగా నెగిరెగిరి నీవెంతొ బడలి
యున్నరీతిని దోఁచె, నోయన్న ! నాదు
శయ్యపైఁ బండి, క్షణము విశ్రాంతిఁ గొనుము,
నమ్ము ! నెమ్మది నా వచనమ్ము, నమ్ము ॥ ౭

అందమైనట్టి తెఱలు గేహమ్ము చుట్టు
దింపఁబడి యున్న, వవిగో ! యూఁదెసను గనుము.
నాలి తెమ్మెరలకు వాని నడుమ నున్న
పట్టుపోఁగుల యుయ్యాల లట్టె యూఁగు ॥ ౮

అందు శయనించి తేని, నీ యాత్మవీథిఁ
గోర్కు లేక నుండ, వెంతో జోకొట్టి నట్లు
నిదుర వోదువు, బడలిక నెగడఁ బోదు,
దాన నాచిత్తమును దృప్తి నొందుఁజుమ్ము ! ॥ ౯

సుఁగ :—

'తాతలకు దగ్గు నేర్పఁగఁ దలఁపవలదు,
పడలికలు వాయు. నీ సెజ్జఁ బండుకొనిన
బేల, నీ కడుపునఁగదా మేలుకొనును, ?
ఎఱుఁగనే యింతమాత్ర, మోహితుఁడ! చెప్పుము ॥ ౧౧

సాకేఁతు :—

అకట! చెలికాఁడ! నీమీఁది యాదరమ్ము
నెట్లు ప్రకటింతు, విశ్వాసమెట్లు చూపఁ
గాలు మోపుము, నాయింటి కడపపైని
నీవ, యెఱుఁగుదు నంతయు నిశ్చయముగ ॥ ౧౧

అతిథి సత్కార ముచితసూనట్లు సలుపఁ
బాఁబనడి పెక్కుమూల్యపు వస్తువితతిఁ
గూర్చి యుంచితి, నాయాసఁ దీర్చవలదె ?
సంశయింపకు, రమ్మిదె! స్వాగతమ్ము! ॥ ౧౨

కుఁగ :—

ఏల నీదు నమూల్య వస్త్రావళినాకు ?
వానిఁ గూరిచి పలువురు పలుకవింటిఁ,
బొగడికల చేతనే మోసపోదునా? ?
వలదు నిర్బంధ మింకఁ గృపాకలితహృదయ! ॥ ౧౩

సాలీఁడు :—

మక్షికాన్వయదీప! యో మధురరూప!
ముక్తి, రక్తియుఁ గలవు త్వదుక్తులందుఁ
గళుకుఁ దళుకును వెలయు నీ కనులయందుఁ
జక్కనయుఁ జిక్కనయుఁ గ్రాలు ఱెక్కలందు ॥ ౧౩

పెద్దకూటాన గంతాల పెట్టెలోన
దాఁచి యుంచితి నిలువుటద్దంబొకండు;
నచ్చి తేనియు నీరమ్య వదన శోభ
నందుఁ గనుఁగొని తనియుదు, వన్న! నిజము ॥ ౧౪

ఈఁగ :—

'నీ సమాదర వచనముల్ నెమ్మిఁగూర్చి,
సెల వొసంగుము నాదు మ్రొక్కులను గొనుము,
వేఱొక దినంబు నినుఁ జూచు వేడ్క వత్తు'
ననుచు నామక్షికము పాడుకొనుచుఁ జనియె ॥ ౧౫

సాలెపురు వేమియుం జేయఁజాల కచటఁ
దిరిగి తిరిగి స్వమందిరాంతరముఁ జేరెఁ,
గాని, యెన్నటికైన, నీఁగయె తనంత
వచ్చి, యటఁ జిక్కునని తనయిచ్చఁ దలఁచె ॥ ౧౬

కాననఁ, దనయింట నొకమూలఁ గనుల విందు
సేయు మనుమైన గూటి రచించి, యందు
మక్షికా భక్షణాపేక్ష మసలఁ దొడఁగ
నేతదాగమనాతి నిరీక్ష దీక్ష ॥ ౧౮

అంత, మఱియొక నాఁ డేఁగ నంతనమున
జాలువాఱఁగ సాలీఁడు సౌధమునకు
వచ్చి, మదికింపు నింపుచుఁ బాడసాఁగ
దాని విని, యూర్ణనాభము దానిఁ జూచి ॥ ౧౯

సాలీఁడు :—

ఎన్ని దినముల కహహా! నీ విటకు మరల
వచ్చితివి? మిత్రమా! నాదు స్వాంతమునకు
కడు ముదంబయ్యె, స్వర్గసుఖములు నీకుఁ
బొందితోఁ గల్గు, నిజము, నా సుందరమున ॥ ౨౦

అహహా! హరి నీలవర్ణంబు నపహసించి,
చిలుక పచ్చని వన్నియు వెలితిచేసి,
రంగు లీనెడు నీమేని యందు రంగు;
నిడుతల డంబుగల జుత్తు నిక్కి యాడు ॥ ౨౧

వజ్రములు వోలె నీకనుల్ ప్రజ్వరిల్లు,
నా కనుల్ నీసఖ్యంగుండ్లనంగ నొప్పు
నాకు నీ కేటి నాటి యందమున వెండి
చెక్క లెసలార రమ్ము నాయిక్క కీవు ॥ ౨౨

అందముం బలికెడు సాలీడు క్రించుఁదనము,
వంచనముఁ గాన కీఁగ యీ పలుకులెల్లఁ
సత్యము లటంచు నమ్మి, దుస్తంత్రపువల
జిక్కి వ్రేలక మెలమెల్లఁగఁ జొచ్చె, నంత ॥ ౧౩

సకుని కెదు రేఁగుదెంచి యీసాలెపురువు
చిన్నఁగాఁ బట్టికొని లోని కిన్నమాన
లాగికొనిపోయెఁ బైకి మెల్లబడిదాని,
మరలరాదయ్యె, వెలికి నామక్షికంబు ॥ ౧౪

జగతి హితశత్రులగువారు సాధుగుణము
పైకిఁ జూపుచు, స్వార్థ సాఫల్యసిద్ధి
పొందెఁ బరులకు లోలోన ముప్పుఁగూర్పఁ
గడఁగుచుందురు, నైజలక్షణముగోఁప! ॥ ౧౫

('మాతృసేవ')

వాలాంబ

నాఁడు పగరమూకలకు చేఁదు కొండవీడు,
మింటి పగతురకు కుఱ్ఱతాడు కొండవీడు,
నాఁడు శౌర్యమ్ములకు గాదు కొండవీడు,
నాఁటి స్త్రీసౌందర్యములు వీడు కొండవీడు। ౧

మొనగల రెడ్డిదొరల షికారుకోట,
పోరు మొనగాండ్ర మగటిమి కాఁపుకోట,
పలుకుజవరాలి సింగంపుఁ బైఁడిపేట,
గొండవీటి ప్రతాపుఁడు గూర్మి నేల। ౨

అందుఁ జిన వేమరెడ్డి, మహాప్రతాప
దహనభస్మిత శాత్రవోద్దండబలుఁడు,
వెలయుఁడు ప్రతాపరెడ్డి నాఁ, బిరుదుఁ దాల్చి,
కన్నబిడ్డలవలెఁ బ్రజఁ గాచుచుండె। ౩

తెలివితేఁటల పట్టు, విద్వత్కులములై,
పగతురకుఁ బ్రక్కబల్లెము, పాడిపంట,
పలుకు చెలికత్తె, మాన్యులకు బరణి,
పేరుపెంపుల కడ్డి శ్రీ వేమరెడ్డి ॥ ౪

అతని తొలిభార్య, పుణ్యగుణాంబురాశి,
భర్తృసేవాపరాయణ, పరమసాధ్వి;
బాల్యమునఁ దలిదండ్రులఁ బాసినట్టి
మేనకోడలిఁ బేరిమిఁ బెంచుచుండె। ౫

మురిపమున, రెడ్డిదొర, బిడ్డ నరయుచుండెఁ,
గన్నవార్లేని లోటెఱుంగదు నిసుంగు
సంతు లేని కొఱంత వారింత గనరు,
ఇల్లు బాలకు శైశవ మేఁగుచుండె ॥ ౬

అమ్మనలె సాఁకు రాణి - మేనత్త తన్నుఁ
గతిని వెతసంద్రమున నూకె, స్వర్గ మరుగ
మిన్ను విఱిగి తలోలున మీఁదఁ బడియె
జగము గాఢాంధకార నిస్తంద్ర మయ్యె ॥ ౭

అంతఁ, జిన వేమపతి, సుందరమ్మ యనెడు
వెలఁది వరియించి రాణిఁ గావించికొనియె,
నామె యౌవనమద, మాగ్రహప్రధాన,
అసహాసమునకు దుంప, గయ్యాళిగంప ॥ ౮

ఆమె కనుసన్న యానల వేమనృపతి
మెలఁగెనా - సరి ; లేకున్న, మొలఁత కనలు
చిచ్చునకుఁ గ్రాఁగు ; నౌర ! కార్చిచ్చువగిది
బగఱ నేర్చు మగఁ, డింటఁ బంటు సతికి ॥ ౯

అందములకుప్ప, బాల మేనత్త పేరిఁ
దాల్పఁదగినది ; - గుణరత్నతతియ, యామె
కిడని తొడవులు ; - తేనియ లొడియు నామె
పలుకు, మెత్తని మది నెచ్చెలులకు విందు ॥ ౧౦

కనుల తేఁట్లాస్యకమలాన గునిసి సొంపెఁ
గాంతిగల పెవి లెదను ద్రుళ్ళింతలొప్పెఁ
చిర హాసచ్ఛ లనుగులఁ జిందులాడె
సంతిప్పగి బాల కిప్పుడు వగుచుఁ దగుచు ॥ ౧౧

సేఁటిసెటిటుముల వంకలు దీర్చు కురులు,
మొలి తెలిదామరల సిరి నేలు కనులు.
పసిఁడిచామల క్రొన్నెలు పట్టు నొసలు,
క్రాలు బాలాంబ, సుందరి కంటిసొంపు ॥ ౧౨

సాల సోయగ సుమలస్వభావము గన
సుందరీదేవి మనసు నసూయపొగలు
నిండుకొనె, నలకన్నియ నెమ్మొగమ్ము
నవితిచంద ముసుఁడెమ్ము భూధవునిసతికి । ౧౩

వేఁడుకగ, మేనకోడలిఁ గూడి, చెమకి..
నాఁడు – అప్పసగాయల నాడుసప్పుడు,
రాణి, యందలి బాలమ్మప్రజ్ఞఁ గాంచి,
కనుక చెల రేఁగఁ గ్రీడ ముగించి యోఁగె । ౧౪

తనదు మేనత్త చిత్తవృత్తమ్ము, మిప్పుల
దుష్టమని బాల మదికింత దోఁపదయ్యెఁ
గడు సమాయికలకు నాత్మఁ గపటమున్న ?
'పల్లమున నెకదా నిల్చు వాననీరు'! ౧౫

కనుఁబఱి శ్రమచే నెఱ్ఱవడిన యతని
వదనబింబము వేసవిఁ బ్రస్ఫుటముగు
కోకనదమట్లు కాంతులు గ్రుమ్మరింప
కన్ను లాతమ్మి రేకుల చెన్నుగాంచె ॥ ౧౬

కౌదము తెలిమ్మోద తెక్కలు ముదలకించు
వేఁత నూనూఁగు మీసాలు నీల వసగ
మనసి సామ్రాజ్యపుం బ్రౌఢి యినుగునోలె
వి స్ఫూర్తిరశిక వాటము పెంపుగాంచె ॥ ౧౭

మోమునం గ్రమ్ము చెమ్మట బిందువాలు
నొక్క రాయనిఁ గూడిన చుక్కలట్లు
భాసిలఁగ నిప్పులార్పక, బాల యతని
మొగుపు చూడ్కులతోఁ ద్రావి మురిసిపోవు । ౧౮

అంతఁ, గ్రమముగ నామె హృదంతరముల
నతని యెడఁ భావన ప్రణయాంకురమ్ము
మొలకయెత్తఁగఁ బెండ్లాడ వలయునేని
తనకుఁ దగుపతి యాతఁడే యనితలంచె । ౧౯

కాని, తనకోర్కె యీడేరఁ గలుగు కట్లు ?
తాఁ బరాధీనయు, స్వతంత్రతావిహీన,
ప్రాణి స్వాత్మవశానన పడయు సుఖము,
అన్యవశమున దుఃఖమ్ము లడుగ వలెనె ? ౨౦

ఎపుడు నిండిన కోర్కె ముందడుగు వేయు,
మునుకొనిన పెనుసిగ్గు తల వెనుకఁ దీయు,
పెక్కు శంకలు ధైర్యమ్ము ప్రిదులఁ జేయు
దిక్కుదోఁపక మిగులఁ జింతిల్లె బాల । ౨౧

తన మనోరథ సాఫల్యమునకు నెవరి
నాశ్రయింపఁగ వలయునో యనుచు నొకట,
నేమి సేయఁగఁదగునో తా నెఱుఁగ కొకట,
దివసములఁ ద్రోయుచుండె నాయువిదమిన్న ॥ ౨౨

ఆవసంతమ్ము గడచె, వర్షాగమంపు
వేళయుం దాఁటె, హేమంత కాల మరిగెఁ,
గాని, మేడపయిం గవాక్షమ్మునుండి
ప్రియునిఁగను బాలచూడ్కి మాటసది కాదు ॥ ౨౩

మధ్యకాలానఁ జినవేమ మండలేశు
కొలువునం, గ్రింది నౌకరుల్, గొప్పపదవు
లుండి బిరుదులు రాజమాన్యతలు పడసి
పైపయికి నెగఁ బ్రాఁకి లాభములు గనిరి ॥ ౨౪

నంచిన తలత్తికయు, సదా ప్రాయు, చమిత
సహనమతి, సత్యరతి, సముత్సాహనిరతిఁ
గాలు పోతన, యందని ప్రమానిపల్లి
కట్టుసాచక రాజకార్యముల మెలఁగె ॥ ౨౫

వేకరుల నెవరెవరి విజ్ఞాన మొందిరో,
ఎవరు నిజముగల్, కల్లరు లెవరో, తెలిసి
భారమును ద్రోక్క నేటికి లేలు? 'నీవు పల్ల
మెల్లఁగను నిజమార్గముఁ బల్లఁగును' చెవ సమీపించె

సత్యబుద్ధిఁ బ్రవిశుద్ధిగ, సతము దనదు
విధుల నెల్లఁ జేయు వానికి నిశ్చయమిది,
లోకతలలకు మోక్షార్థములను పెట్టు
కుటిలులకుఁ గల్గఁ గుఱియు నీ గుప్తజగము ॥ ౭

౮

మానవు ల్తమ ముద్దేశమే నితాంత
ప్రాపుకంబయి బాలకుఁ బరిణమించె,
నెలఁది యాట్టియు నేతిలో విటిగి పడియె,
నిభవమును నాను పోతినఁ బొంగిపోయాడే ॥ ౨౮

కోరి పట్టి వయింఁ జే చేకొనియెను తని
బాల బోలోన నెంతయుఁ బ్రమదమందెఁ
గాని మానసత్య మెఱుఁగని రాణి, తనదు
పట్టునగ్గ నటుంచు సంబరముగాంచె ॥ ౨౯

వ్యక్తిగత బుద్ధులంబట్టి పలువిధముల
తలఁపు లోకవిషయాన నె కలుగుఁ, గాని
గమ్యమందింత భిన్నత గలుగనప్పుడు
సబ్బురము గూర్చు, నైరాశ్య మతిశయించు ॥ ౩౦

అవనిపతి సేనకోడలి కరణమిచ్చెఁ
బాలకోటను;- బాలాంబ పంట పండ.
సుందరీదేవి సిద్ధాంతము చాలఁగ,
బాల తిన ప్రియుతోఁ జేరెఁ బాలకోట ॥ ౫౧

ఇద్దరా కోట కొమ్మలు పట్టు ప్రాప
ములకుఁ బ్రాభవమయి దేవుఁ [illegible],
తొప్పు కేళోట లేసికిఁ గప్పమింపు
[illegible] దదాక్షలఁ దలఁదాల్చి [illegible] ॥ ౫౨

అన్ని విషయముల నాత్మకు హర్షముగను
పెయితతోఁ గూడి దాంపత్య [illegible]
నడిచెఁ బోషణ, వారి ప్రణయము నొంది
దాయకు [illegible] బూవును దావి [illegible] ॥ ౫౩

పోతనకుఁ దినరాణియు ముఖ్యనతి.
మాసమొ సలహాలఁ గొని రాజ్య మునాయెఁ దేలు.
వారు తమకన్నబిడ్డలవగిదిఁ బ్రజలఁ
గాంచుచుండిరి, కష్టముల్ గలుగకుండ ॥ ౫౪

రాణిసుందరి, వసియించు రాజధాని.
కొండవీడుపురము, పాల కోటకుఁ గను
దవ్వే, యయినను, బాలాంబ తానుచుఁ బాము
పడగనీడను, దాఁ గప్పవలె, వసించె ॥ ౫౫

పాలకోట ప్రజల్ ప్రభుభక్తి కలసి,
భోగ భాగ్యాయు రారోగ్యమోదవితతిఁ
బడసి, 'నిత్యకల్యాణము పచ్చతోర
ణముగ' నత్యంత సుఖజీవనమ్ముఁ గనిరి ॥ ౫౬

నేర్పుమై రాజ్యపాలన నెఱపు తనదు
నాథునకు బాల 'తలలోని నాలుక' యట్లు
వర్తిలుట విని, యాతన్వి భాగ్యమునకు
మదిని నుప్పొంగెఁ దన వేమ మహీపమౌళి! ॥ ౫౭

పాలకోట ప్రజా ప్రభుభక్తి సతతము
తనసతికిఁ దెల్పఁ, బైక సంతసముఁ గన్న
యట్లు, మోమున వికసనవ్వులర, నామె
వినియె, లోలోన దుఃఖాగ్ని యినుమడింప ॥ ౫౮

అగ్గిఁద్రొక్కిన క్రోఁతియో, ఘావదిన్న
వ్యక్తియో యన నిలుకడ వాసి, యకట!
'తా నొకటి మదిఁ దలఁచిన దైవ మొండు
దలఁచెఁ గద' యని రాణి చింతను వహించె ॥ ౫౯

బాలపేరిమి గుండెలో గాలమట్లు
దవిలి, తెవు లింత లేని వేదనను గూర్ప
నెట్టులే, నామె సంసార మేటఁగలుపఁ
బంతమున సుందరీదేవి పట్టునట్టె ॥ ౬౦

ఉవిద లిపుప్ర రాకాసికి యుపయునేకం
శాలకోటను గల కొండపైని సరిపి
ప్రాంతసీమలం బ్రకృతి సౌభాగ్య మలరు
నారామములు మాటలాడు చుండి నటు ॥ ౬౧

కుసుమలావణ్య రేఖల, పసలం గాంచె
బజపు నిరుపది గోపాల తెల్లని యుక్కెత ;
సుద్ధులొలికెడు నాయుమ నోరమొకంతె,
బంతి చేం, జిన్నవోయిన చెలువు నొందె ; ౬౨

సదతి రాంగన త్రిదశ సత్సొ సయుము .
కామె దాల్చిన యాభరణాంగరములు
నొలి యువతి కామె దాసిగం బలుపుచుండె
నామె వినుచుండె దశప్రబ్ధి సాగసుమగులు ॥ ౬౩

ఆ యిరువురం జిన్నది కథానాయిక యగు
బాల ;- పెద్దది చెలియయి వరలు సీత ;-
మదినిగలంగి, విన్ననకారు వదనమొసంగం
జెట్టిట్లో, దేవి యిట్లని చెప్పం దొడంగె ॥ ౬౪

భారముల నన్నిటను, రాజ్యభారము కను
మర్చరం, బదిపూనుట దుర్ఘటంబు ;
ప్రతిదినము గట్టిల నొక్కచి బ్రదుకువాండు
గ్రామముం జేరి సుంత విశ్రాంతిం గాంచు ॥ ౬౫

తను మోహాయల వెన్నెలత్తె నెంతో బయవుఁ
దాల్చి పయనించు లోట్లకును, దాగరాపు
గడెలు గమ్యస్థలముచేరి పాయుఁగలుగుఁ
గాక విడిచిన యిస్పను గనుసు శాంతి ॥ ౧౬

రాజ్యభోగము నానాఁట గ్రాలి ప్రబలి
నాని వహియించువాని కెంతేని మదికిఁ
గలఁతఁ గూర్చుచుఁ గ్లేశమ్ము గలుగఁజేయు
జేలముండైన హాయి నిద్రిస్తూనీను ॥ ౧౭

ఓసి, సీతా! చెలీ! యిప్పు డొక్క మేలు
నీవలెఁ గానలయు, గమనించి వినుము,
పాలకోట ప్రజాళికిఁ బాలయు మొదలు
గలుగనున్నది, దానిఁ జోకార్చుదినము ॥ ౧౮

కొలువు కూటమునకు నిన్న కొంతసేపటికి
రాజభటుఁడొక్కఁడు పరువెత్తి ప్రభువుఁ గాంచి
యిచ్చె మామేనమామ తాఁ బుచ్చెనంచు
జాబొకంట, యది నారెవారు చదువ, వింటి ॥ ౧౯

సత్య, మేలినవారు మన్నించి మాకు
నెల్లవిషయముల్ తెలుపుదు, రేమొ తెలుఁగవె?
కాని, నిన్నటిలేఖలోఁ గలుగు రాజ్ఞ
శాసనకంతయుఁ జెల్లుటే లేదు సీత! ౨౦

౫

శ్రీ సకలాధారుడే సద్గురు సాయిబాబ
వారి ఆ[illegible] సాయి [illegible] దారి నడువుడు
[illegible] మహాశయుడు
శ్రీ [illegible] చిన వేమ [illegible] ప్రపత్తి । ౨౦

[illegible] నాయుడు [illegible] ని.
శ్రీ [illegible], [illegible] రా [illegible]
[illegible] ప్రాప్తి సిద్ధి శ్వర్యములు [illegible]
[illegible] యుక్తనాజ్ఞ [illegible] ౨౨

[illegible] రాజ్యాన నెలపుకొన్న
[illegible] ప్రజల్ మమ్ము [illegible]
[illegible] ! మా మీద [illegible]
[illegible] నిగనిల్చి బూనుకొనుము । ౨౩

విశ్వసింపగదగువారు వినుము [illegible],
[illegible] నిజంబగు వాక్యం [illegible]
[illegible], నీవట్లు, నీకమ్మ [illegible] గాంచినంత
[illegible], నీవానవ్వి [illegible] ౨౪

[illegible] కల్లరొ, నిజమో, యని
మది నాలోచించుచూరకే కాలమ్ము
వదలి చననీక, మఱుదిన
ముదయమున తెగజూచు, కోటనున్న ప్రజాళి ॥ ౨౫

వానరముల నిపుణులైన యోధ్రముబంట్లు
వేఁగుసరికంపువాఁడ, నీ నీడసేర
దయయు దాక్షిణ్యమిసుమంత దలఁపకుండ
వారిచేఁ బూర్తి సేయింపవలయుఁ బనిని ॥ ౬౬

ఆజ్ఞతుదముట్ట నెఱవేఱు నంతదనుక
రెండవ చెవికి సోఁకనీకుండవలయుఁ
గడకు నీసతికేని సంగాతికేని
నీరహస్యమాడకుము, హుషారుసుమ్ము ॥ ౬౭

దీనినుల్లంఘనము సేయుఁబూను నేనిఁ
బాత్రమగుదువు మాక్రోధవహ్నికీవు ;
అంతియేగాక, రాజ్యముఁ బ్రాణవితతిఁ
గోలుపోవుట నిజమనుకొనుము, కనుము ॥ ౬౮

మాప్రభుత్వానఁ గల తిక్కమండలముల
జనులు చెలరేఁగుదురు వీరి సణఁపకున్న,
మొదలనే;- యిదియూహింపు; "మొక్కయపుడ
వంచరానిది మ్రానైన వంగునొక్కొ!" ॥ ౬౯

ఓయి, మిత్రము! వినుము, నుడియొక్కమాట,
'గోటఁబోయెడు పనిఁదీర్ప గొడ్డలేల ?'
కనుకఁ, గొఱవిని దలగోఁకికొనక, మాకు
వేడ్కసలుపుము, యిటు చినవేమ నృపతి ॥ ౭౦

స్వామియాజ్ఞను, ఈరీతి వల్లభుండు
చదువుచో గూఢముగ బాల యది గ్రహించి
యమితచింతాకులిత హృదయమున, 'సకట !
కంచెయే చేను మేయునా?' యంచువగచె ॥ ౮౧

౬

'ఆ ప్రభుం, డిట్టి కఠినతరాజ్ఞ, నేల
యిచ్చె'-నని మది శంకింతువేమొ, సీత !
సుందరీదేవి మాపై నసూయ గలది
కానఁ దనపగ సాధింపఁదలచె, నిట్లు ॥ ౮౨

మా ప్రభుత్వాన సుఖముమై మనెడు ప్రజల
స్థితిగతులు విన్న, సుందరీదేవి శ్రవణ
కుహరముల కవి ములుకులై యహరహమ్ము
హింసఁ గలిగింప మా ప్రజ నేచఁదలఁచె ॥ ౮౩

'పాటుకుదప్పెఁగదా'-యని మురియుచుండఁ
బిడుగుపాటుగ రాజాజ్ఞ వడియె నెత్తి,
'నీడదొరకెఁగదా' యని తాడిక్రింది
కరుగఁ దానిఫలము వడి యగిలె శిరము ॥ ౮౪

'ఎచటికేఁగిన నాపద లేల తప్పు
భాగ్యహీనుల'-కని బుధుల్వాల్కు పలుకు
వితయగునె ? కానిచోఁ, గొండపీడ దేడ ?
పాలకోట యిదేడ ? యీపాటులేడ ? ౮౫

పాడిదప్పని యేలినవారు ప్రభుని
గూనఁ దలఁదాల్చుటే ధర్మమైన - మాకు
శాశ్వతాపయశము దీన సంభవించు
నరకమునుగల్గుఁ, దలయెత్తి తిరుగనగునె ? ॥ ౧౬

ఒనరుపఁగరా, దోసర్పక యుండరాదు,
కనుక, నిది 'ముందు గోయియు, వెనుక నూయి'
యన్నస్థితి యయ్యె - నీ సమయంబునందుఁ
దోఁచె నామది నొక్కయాలోచనంబు ॥ ౧౭

లేఖలో విషయమ్ము తేలిన ప్రభువులు
చెప్పకయ, నాకుఁ దెలియుటచేతఁ, బాల
కోట వాసుల నెల్లర ఘోరవధకుఁ
దెప్పె. మనఁజూచు టెంతయుఁ దగవుగాదె ॥ ౧౮

ఇదిగో ! నాయంగుళీయక, మిది గ్రహించి
కొండ దిగిపొమ్ము, మాసాలకోటపురికి,
నచటఁ జదుకములన్నిల్చి, యందఱకును
వినెడుగతి బిగ్గఱగ నిట్టులనుము, సీత ! ॥ ౧౯

"రాణి బాలాంబ యీనగరమ్ము వదలి
పోయి, మిము యోజనముదూరమున నొకింత
కాలము వసింపఁగోరె, మీమేలు నెంచి,
కానఁ, బ్రాణాల నాసింతురేని చనుఁడు ॥ ౨౦

ఇచట మీయిండ్ల ధనధాన్యనిచయమెల్లఁ
గడు సురక్షితముగ నుండుఁ గాన, రాజ్ఞి
మౌన నొందలఁదాల్చి వేగాన మీర
లరగడిపులోనఁ బురినుండి యరుగవలయు" ॥ ౬౧

అంచు బిగ్గఱగాఁ జాటి యంగుళీయ
కమ్ము నానవాలుగఁ జూపు, కష్టునక,
ప్రజలఁగావంగ, ధర్మసంరక్షసేయు
నెట్లు తగునట్లు లొనరింపు, మిప్పుడ చనుము ॥ ౬౨

బాలమాగాణి తనచేటిఁ బంపి యిట్లు
కోటలోనికిఁజనెఁగాని, గుండెబరువు
తొలఁగదయ్యె ; నెడంద యుయ్యెలవిధమున
నూఁగఁదొడఁగె, విచారముల్ రేఁగి కలఁచె ॥ ౬౩

౭

బాలసూర్యుని లేయెండ మేలితళుకు
సకలదిశలకు జేగుఱుచాయఁ బూయఁ
బ్రాణులరగంట, ఱెక్కచప్పట్లఁ బులుఁగు
లలఁతినగవునఁ బ్రసవము లరయఁదొడఁగె ॥ ౬౪

లోకబాంధవ మృదుకరాస్తోకసుఖులు
తీవ్రకిరణోష్ణహస్తాల దిగులుగనరె ?
పోతరెడ్డి మేల్బడి నెమ్మిఁ బొదలు పౌరు
లల ప్రతాపుని పీడల నడలురీతి ॥ ౬౫

కటకట భానూదయమగు
సరి, కాఁ వేమావనీశు సైనికవీరుల్
కరవాలశూల ముఖపరి
కరములతోఁ బొలకోటఁ గడువడిఁ జేరన్ ॥ ౯౬

ముందునకుఁగూడ నొకఁడేని మానవుండు
గానరాకున్న వారలక్కజమునంది,
మాయురే! యిదియేమి యన్యాయ? మిచట
నొక్కపిట్టయు మెలఁగ, దిటుక్క దేమొ ? ౯౭

పతి మనల నిట్లు శోధింపఁ బన్నెనేమొ ?
పోతరెడ్డి యొనర్చిన మోసమేమొ ?
ప్రజలె యీగుట్టు మును బసివట్టిరేమొ ?
అడవియో ? యూరొ ? యేమిగారడిమొ యేమొ ? ౯౮

అనుచు సాయుధపాణు లాయధిపుబంట్లు
వాడలును, దోఁటలును, దొడ్లు, మేడ, లిండ్లు,
సందుగొందులు, వీధులుఁ జదుకములును
వేయికన్నుల నెల్లెడ వెదకిచూడ ॥ ౯౯

ఒక్క తెఱువున, నొకపజ్జ, నొక్కమగున
యుగపడియె వారి, కాచుమయుండ కరిగి,
తెలిపి రామెకు రాజాజ్ఞతీరు వారు,
కాని మఱుమాట వల్కదా కాంత సుంత ॥ ౧౦౦

బెదరించియు, నదలించియు
ముదలించియు నుత్తరమ్ము వొందఁగలే, కా
మదమత్తులైన సైనికు
లదయత నాపడఁతి యుత్తమాంగము ద్రుంపన్ ౧౦౧

ఎగిరిపడి యొం దల దవ్వునఁ
బడి కూలెను మొండెము బృథివిపయి, నిట్టుల్
మగఁటిమిఁ జూపిన జోదు, ల
రిసిరి వడిం, గొంటుపీఁటి జేనింగనఁగన్ ॥ ౧౦౨

రాణిసూనతిఁ దలఁదాల్చి ప్రజలనెల్లఁ
బట్టణమునుండి యనిపి, తత్ప్రాణసమితిఁ
గాచు పూనిక మెయి శత్రుగణము, దన్నుఁ
జుట్టుముట్టిన నులుక దా శూరురాలు ॥ ౧౦౩

'దేవి కాపద యేమైనఁ దెచ్చునేము
గుట్టుబట్టులైన' - నని, వారు గ్రుచ్చిగ్రుచ్చి
యడుగఁ, గలఁగక, జంకక, యులుకుగనక,
యధరమేనిఁ గదల్ప దాచుతినమిన్న ॥ ౧౦౪

తనదు ప్రాణాపదయు నింత దలఁపకుండ
రాణి శాసనమును స్వధర్మమ్ముఁ దీర్చి
శాశ్వతయశశ్శరీరము సంతరించె
సీత, యామెకు సాటులౌ చేటులెవరు ॥ ౧౦౫

౮

పాలకోట నాకానాక పడఁతి తప్పు
నెపము లేకుంట, నరవధ కెడము లేక
పోయె, - ననివిన్న సుందరి పొగిలె మిగులఁ
దపదు పాచిక పాఱని తం తెఱింగి ॥ ౧౦౬

దారదుర్బోధచేఁ దాను ఘోరమైన
'హుకుము' నిచ్చి పశ్చాత్తాప మొందుచున్న
వేమపతి, సహృదయుఁడు వివేకి, గాన
దారుణము జరుగమికి డెందమున నలరె ॥ ౧౦౭

పాలకోటను బాలయుపాయకలనఁ
బ్రజలు కరవాలధారల పాలుగాక,
ప్రాణములఁ గాచికొనిరని ప్రభుఁ డెఱింగి
మేనకోడలి ప్రతిభకు మెచ్చికొనియె ॥ ౧౦౮

అకలుషాత్ముల కిన్క తృణాగ్నియట్లు
బగ్గుమని మండి తొలుదొల్తఁ, బ్రశమనంబు
నందు వెంటనె, యిది నైజమగుట, వార
లాత్మ నమిత పశ్చాత్తాప మందుచుండ్రు ౧౦౯

ధారుణీపతులెపు 'డెత్తువారిచేతి
బిడ్డలు' - గనుండక, స్వచిత్తవృత్తి యెట్లొ
యుట్టిపోనక, తమ మంత్రు లనుభవజ్ఞు
లిచ్చు సలహాలబడి రాజ్యమేలఁదగును ॥ ౧౧౦

సమ్యగవిచారితాత్మాపచారమునకు
లజ్జపడి, వేమనృపతి, కళంక మెడలు
మార్గమెట్లని యోచించి మంత్రితోడ
నపకృతి సహింప బాలాంగనకుఁ బంపెఁగమ్మ ॥ ౧౧౧

అంతియేగాక యాతఁడనర్ఘమణుల
తళుకుఁజెక్కడపుంబనితనము గలుగు
పసిఁడిబొమ్మిడిక మామెకుఁ బంపెఁ బ్రేమ
మెసఁగఁ గానుకఁగ, సుందరి యుడుగరంగ ॥ ౧౧౨

మామపంపిన యాబహుమానమునకు
నాత్మఁబొంగక బాల, 'యిల్లలుకఁగానె
పండువగునొక్కొ?' - సుందరి గంపక [illegible]
జగుచునుండఁగ నాప్రజ హాయిఁ గనునె? ॥ ౧౧౩

౯

అనుకొనినయట్లె తదభాగ్యమున నెసఁగెఁ
బాలకోట ననావృష్టి, పైరులెల్ల
నెండె, రైతుల కడుపులు మండిపోవ
పండిధాన్యాలు బొట్టల నిండుకొనియె ॥ ౧౧౪

తెప్పలు గొంటిరి ప్రజలెల్లఁ దిండిలేమి,
నెమ్మిగూళ్ళయ్యెఁ బసులు గ్రాసమ్ము లేమి,
మెలఁగుదార్లయ్యెఁ జెఱువులు జలము లేమి,
ప్రభయడఁగెఁ బాలకోటకు వాన లేమి ॥ ౧౧౫

దుర్భరక్షామదినములు దొలఁగిపోయి,
కడుసుభిక్షమ్మై దేశమడర, వరుణ
జపములును, యాగములు శివార్చనలుభక్తిఁ
బొనరిచిరి బాలమాంబయుఁ బోతరెడ్డి ॥ ౧౧౬

సరసముగఁ దిండి గింజలు దొరకునట్లు
బీదలకు గంజికేంద్రాలు వెలయునట్లు
నీటిసౌకర్యమెల్లెడ నెసఁగునట్లు
చేతనైనంత కృషిసల్పెఁ బోతరెడ్డి ॥ ౧౧౭

అట్టియెడ వేమనృపతికి ముట్టఁజెప్ప
కప్పమునకేని పన్నులు గట్టలేని
రైతుజనమును బీడింపరామి నెఱిఁగి
మెదలకుండఁగఁ, గప్పంపు ముదల దూఁకె ॥ ౧౧౮

పాలకోట పరిస్థితుల్ ప్రజల వెతలు
నున్నదున్నట్లు పతికిఁ బోతన్న దెలిసి
'కరుణమన్నింపుఁ డీసారి - కప్పమెల్ల
ముందటేఁ, డిత్తు'నని పంపె నుత్తరంబు ॥ ౧౧౯

దానిఁగని యేమిసేయఁ బాల్వోని ప్రభుఁడు
మత్సరగ్రస్త సుందరి మంత్రకలనఁ
"గట్టవలెఁ గప్పమెప్పటికంటె నధిక
మని విధించి వసూల్ సేయఁ బనిపె బంట్ల ॥ ౧౨౦

ఆదుర్గతమరసి బాలాంబ, రాజ
భటుల రావించి, కప్పము బదులు, దనకు
మామ కాన్కగ నిడిన యగ్రహారములకట
మొప్పుకొనునట్లు వారిచేఁ ద్రిప్పఁగోరె ॥ ౧౨౧

ఆమె చేఁతకు సుందరి యాననమ్ము
గత్రివాఁటుకు నెత్రుచుక్కయును లేక,
వెలవెలం బాఱె, సతికిఁ గోపిత సుబుద్ధి
గఱపెనని వేమభూపతి కనుఁజెలంగ ॥ ౧౨౨

వీరాలాపము

(బాలచంద్రుఁడు — తనతల్లి - ఐతమ్మతో :—)

ఆలంబునం, దరివర్గ నిర్దళన వి
ద్యాప్రౌఢి యేపార, దో
ర్లీలా లాస్య విలాసము ల్గఱపి, పే
ర్మిన్, శత్రురక్తాపగన్.
బాలుం గన్నియ నోలలార్పఁ జనుమన్,
వంశ ప్రథన్నిల్పుదున్,
జాలిఁ బొందకు మమ్మ! వీరవనితా
సద్ధర్మ మూహింపుమా ॥ ౧

వీరుల మాహోన్నం గలుగు
బీరము; నేర్పను, నస్త్రవిద్యయున్
నేరని బాలకుండని గ॑
ణించితి వేమొకో? వెఱ్ఱితల్లి! బల్
కాఱడవిం దహించు నన
లంబుకణం బది యెంత? నామదో
స్సారము ముందరన్ నిలువ
శక్యమె? వైరులు, జీవముండఁగన్ ॥ ౨

ధన్యత్వు లీ వెలుఁగనివె ?
తల్లిరో ! ప్రాకృత భామలం బలెం
గూర్మి యవారి నాపయిని
గూర్చితి, ధైర్యమునన్ మహాసము
త్కర్షమునం, దఖండజయ
గౌరవమందఁగ నాశిషమ్ముల
మ్మర్మిలిఁ దద్బలంబున ను.
రాసుసు లడ్డిన నోర్వఁజాలుదున్ ॥ ౩

గాంధారేయులు దల్లడిల్లఁ, గృపుఁడుం
గంపింప, శల్యుండెదన్
బంధుప్రేమఁ గనన్, గురుండలర, న
శ్వత్థామ ఘూర్ణిల్లఁ, దా
సంధప్రాయత నుండ సౌబలుఁడు, రా
యంగర్ణుఁ, డీసుంగొనన్
సింధూర్వీపతి, పోరు క్రీడి కొడుకున్,
నే మించెదం జూడుమా ! ॥ ౪

మాంధాత్రాది మహీశమౌళిధర నధ
ర్మంబూడ్చి, లోకాళి ని
ర్బంధంబు ల్తొలఁగించి, వైరిభుజద
ర్పశ్రీ నివారించి, స

త్సంధాచాతురి యేర్పడం గ్రతుసహ
స్రంబూని, తా రీచతు
ష్కృంధి ప్రావృత ధాత్రియేలిరి యశః
కామాత్ముల్రై కారాకో! ॥ ౫

గారాజుల్ పదునల్వురుం దనుపులన్
రక్షించుకోఁజాలి రే?,
స్వారాజ్యంబున కేఁగ కే నిలిచి రే?
షట్చక్రవర్తుల్ భువిన్
వారల్ నెక్కొనఁజేయ రే? నిజయశో
వల్లుల్ దిగంతంబులన్,
సారాపేత శరీరముల్ దిరముతే?
శౌర్య ప్రథల్లేనివోక ॥ ౬

ఆజిమదారివీర సము
దార భుజాబలమోర్చి స్వీయవి
భ్రాజితశౌర్య సంపద, న
రాతి చమూతతిఁ గూల్చువాఁడు, ను
త్తేజితరాజయోగమున
దివ్యగతిం గనువాఁడుఁ, బాత్రుఁ, డా
రాజిత మోక్షలక్ష్మిపరి
రంభణ సౌఖ్యరసానుభూతికిన్ ॥ ౭

రసవద్భాగ్యము లెండమావు, లసువుం
బ్రాయంబు గ్రీసీడ క్షీ,
దసమానాంచిత భోగపాళి కరిక
ర్ణాంతాతి చాంచల్య, మీ
యసువుల్ బుద్బుదతుల్యముల్, దలఁప దా
రాపత్యముల్ సంకెలల్;
ప్రసృతఖ్యాతియు, శౌర్యమే నిలుచుఁ గ
ల్పం బంతమౌ నంతకున్ ॥ ౮

సమయం బెప్డు ఘటించునో, యరిభుజా
సంరంభదావాగ్ని నే
శమియింపం గొరకొంటకం, చనయమున్
స్వాంతమ్ము నందించు చో
సమరం బబ్బెను మత్పురా సుకృతతే
జస్ఫూర్తి నిన్నాళ్ళకుం,
గమమే? నే వెనుదీయు టెప్డు పరివా
ర్ష్వంగ వీరప్రసూ! ॥ ౯

పలనాఁటం గల వీరులం బ్రథముఁడై
భాసిల్లు బ్రహ్మయ్యకుం,
గులశీలాంచిత యైతమాంబికకు సూ
నుండైన నాయట్టేఁడున్

గల నన్నేఁ వెనుదీయఁగాఁ జనునె ?, ప్రా
ణంబంత తీసౌనె ?, యీ
కలఁతేఁ వీడుము, పెండ్లికంపు నటువే
డ్కాం బంపు, నన్ బోరికేఁ ॥ ౧౦

వెతలం బొందకు మమ్మ ! గెల్పుఁగొని, వే
వేగన్ భవత్పుత్రి, నీ
మతికి న్మోదముఁ గూర్చునమ్మ ! స్నుషయా
మాంచాల డీల్వడ్డ, నా
తత ధైర్యంబును గొల్పుమమ్మ ! భగవ
త్పాదాబ్జముల్ నమ్మి, స
మ్మతి నాశీస్సుల నీయవమ్మ ! కడుఁ బ్రే
మన్, మ్రొక్కెదం దల్లిరో ॥ ౧౧

(గృహలక్ష్మి — 1952 - జనవరి)

౧౪

హెచ్చరిక

కొలుతు నవరసము లొలుకఁగఁ
బలుకు, చలంకృతుల మెఱసి బహులలిత క్రీ
డల నృపుల మదుల దోఁగిలఁ
గల ధన్యను, సుకవిమాన్యఁ గవితాకన్యన్ ॥ ౧

పుయిలోడక భయమందక
నయగారితనంబు వెలయ నానాధరణీ
దయితుల సభలను నృత్య
క్రీడలొనరఁ గవిత్వకన్య కీర్తి వహించున్ ॥ ౨

మఱియుం బ్రాసముఁ గూర్చుమాత్రఁ గవి నౌ?
నామమాత్రపుం దెల్వి, యీ
క్ష్మితి యం బ్రహ్మల కుండ దెందఱో - కటా
శ్రీ వేంకటేశోక్తి సూ
నృత; మాతీరు కవీంద్రులే ఋషులనన్,
విజ్ఞోత్త మాదిష్టముల్
వితతాలైనం జగముల్వడంకవొకో? దే
వీ! యాంధ్ర భాషారమా! ॥ ౩

'కవితము సెప్పగల్గు'—మని
గ్రామము గ్రామము చుట్టిచుట్టి హే
యపు నరపాళి కాశువుల
టంచరగానికి నాఋపద్దెముల్
దెప తెప చెప్పు నాకుకవి
దేబెలకెల్లను జెంపపెట్టిదుర్
నృపతిసభావిహార సుక
వీంద్ర కృతీందిర సారసారెకుర్ ॥ ౭

చీకొట్టల్ గురియించు లోభులిడఁగాఁ,
జీకొన్న సాల్వాల్నగల్,
గోఁకల్ షోకులజోకుతోఁ ; బతకముల్
గోరాడ్విభూషాంకముల్
గోకొమ్మించు మహీశ్వరుల్ పిలిచి యీఁ
గూర్మిం సమార్జించు వ
స్త్రాకల్పంబు లనల్పముల్ పతక ము
ఖ్యంబుల్ సుకీర్త్యంకముల్ ॥ ౮

భిక్షించి తెచ్చికొనియెడు
లక్షణపుర్ రేకులాభరణములు సాల్వాల్ ।
కుక్షింభరతం దెలిపెడు
లక్షణములు కవిత కవ్వి లక్షణములొకో ; ౯

కవితాకుమారి! నీ నవివేకి వైతివే?
నుడివినంతన వచ్చి నోటఁదక్క?
బిరుదమా! నీవింత పేలవం బయితివే?
పిలచినంతన వచ్చి పేరి నెక్కఁ,
సౌందర్యమా! నీవు బీరంబు వీడితే?
యడిగినంత వచ్చి యడుగుఁదొక్క
నాలువా! నీవేమి చాకింటి మడఁతివే?
తలఁచినంతన వచ్చి తలనునిక్కఁ!
గొట్టిపాడిచిన ముక్క లేనట్టి వాగ
తెల్ల భాషా మహాదేవి నేడిపింపఁ
గవులమని లేచి యురుదెంచు కాలమందుఁ!
గోవిదులు కవులౌట సిగ్గులకుఁ జేటు॥ ౭

"అభినవ వ్యాసాంక మందవచ్చునుగాక
బహుపురాణాఖ్యాన పటిమ యేడ?
వ్యాఖ్యాతృ చక్రవర్త్యాఖ్య గల్గును గాక
శబ్దభావజ్ఞాన శక్తి యేడ?
కవిసార్వభౌమ విఖ్యాతి యబ్బునుగాక
డిండిమభట్టు నోడించు టేడ?
గండపెండారంబు గాల వెల్గునుగాక
నవ్యప్రబంధ సంధాన మేడ

"పట్టి డబుడక్కి వేసాల వశ్యమగునె?
పాండితియుఁ" గవితయు నెట్టివాని కేని,
రెండునుం గల్గి నృప, బుధా ఖండలులకు
వేడ్కఁ బుట్టించు కవుల కే, బిరుదులొప్ప ॥ ౮

"కవిసార్వభౌముఁడన్ ఖ్యాతి నాఁటికి నేఁటి
కగు నొకనికె రెండవతని కగునె?
శిష్టశాసన సద్యశంబు నాఁటికి నేఁటి
కగు నొకనికె రెండవతని కగునె?
కవితాపితామహ ఖ్యాతి నాఁటికి నేఁటి
కగు నొకనికె రెండవతని కగునె?
సహజపాండిత్య ప్రశస్తి నాఁటికి నేఁటి
కగు నొకనికె రెండవతని కగునె?
" నేఁటి కవులేడ? యేడ యానాఁటి కవులు!
వాసుదేవాఖ్య యున్నంతఁ బౌండ్రకుండు
యదుకులుండౌనె? కవులార! యదరిపడక
'నక్కవాఁతల కత' మదిం దలఁపు డయ్య! ॥ ౯

"పరిణయసభల, గర్భాధాన తల్పంబు
కడ, నామకరణంబు నడుచుచోట,
రాజకీయోద్యోగి రాకపోకలు సాగు
పట్టున, నరసిక ప్రజలయొద్ద,

మేజువాణీ చెంత, రాజపీఠము పొంతఁ,
జట్టి నిర్మాణంపు సభ్యసరస,
సంగీత హరికథా సందర్భములయందుఁ,
గాటిలోఁ బీనుఁగు కాష్ఠము నెడ,
"నెల్లయిక్కల నీవయై యేస్తువేల ?
పద్దెములతోడ నీపని పాడుగాను !
కవితకుం బెద్ద లిడినట్టి గౌరవంబు
గంగపాల్సేసి తక్కటా ! కవికుమారా ! ౧౦

"గొప్ప యుద్యోగముల్ గోరిన సమయమం
దధికారి జనముల యండ కంపి,
కాసువీసముల కేఁకారిన యదనును
సిరి గల్గు లుబ్ధుల చెంత కంపి,
'సర్టిఫికేట్సు' గాంచఁగ నెంచి నప్పుడు
పలు దొడ్డవారల పజ్జ కంపి
యింటి బత్తెము గడియింపఁ బూనినతఱి
నరసిక పశువుల సరస కంపి
"కనఁబడిన యెల్లమనుజుల కడకు నంపి
సారమును జంపి కవిత బజారిఁ జేసి
రకట, యీనాఁటి కవు, లిఁక నామె పెక్కు
వ్యాధులకుఁ బాలువడి కుందు టబ్బురంబె ? ౧౧

‘చకచకఁ జెప్పఁదు’—మని యే
కాకిబికి యల్లికలో నాల్గు గూర్చిన సరియా ?
సుకవీంద్రునిచో మది, కవి
“తొకడా” పద్దెములె వానితోఁ బనియేమీ ? ॥ ౧౭

రాజించ, విలసిల్ల, రంజిల్ల, భాసిల్ల,
దీపించఁ, గ్రాలంగఁ, దేజరిల్ల,
నెలవు, నెమ్మని, గూర్మి, నింపుఁ బెంపెసలారఁ,
జెన్నలరారఁగ వన్నెమీఱ,
ముదమెదఁ బొదలంగ, మోదంబు గూడంగఁ,
బొరయంగ, వఱలంగ, సరగ, మించఁ,
చెలిమి, సమారత, ముచ్చటతనము, సఖ్యంబు,
సమురి, సిరులుగుల్క, నునువుగ, వెసఁ,
జెలువుగ, నలువుగఁ, జెలఁగఁగఁ, దలఁపఁగఁ,
బొందుగ, నెఱయంగఁ, బొలుపు, పేర్మి,
నరయఁ, దగ, రహిం, దనరఁగ, నల, కవంగ,
కోరి, మఱియు, నెంచఁ, జూడఁగ, నొప్పు, నొనర,
లలిని, మానుగ, వెల్లువఁగ, నలరఁ బరఁగ,
నవకవుల కాఁతగట్ట లీ నాఁటికృతుల ॥ ౧౮

గొడ్డు ముక్కల శబ్దగాజియు,
బెండబంక సమాసముల్,
మొండి సంధులు, మిట్ట పల్లపు
మోటుదారుల శయ్యలున్.

గుండెఁ గాల్చెడు పాకముల్, చవిఁ
గూల్చునట్టి రసంబులున్
మెండు; కొండటి నేఁటి కైతల,
మెత్తు రే యవి పండితుల్ ?॥ ౧౮

ప్రాసముల్ యతులు వ్యర్థపదాళి పద్యంబు
లను జొజ హేతువు లను నొకండు,
చచ్చు పురాణముల్ సాలించి ఖండకా
వ్యముల రచింపుఁ డంచను నొకండు,
పాఁత లక్షణముల వంకఁ జూడక గ్రామ్య
మును నాదరింపుఁ డంచను నొకండు,
మునుపటి కృతుల నేడనా దొరలిన దోస
మును గని యదిలక్ష్య మనునొకండు,

ఇట్టి విపరీతభావంబు లెన్ని యేని
యుబుకుచున్నవి నవ పండితోత్తములకు
మనములం, దిఁక నెట్లు వాఙ్మయము బ్రదుకు ?
దెలుఁగువారల యశ మెట్లు తేజరిల్లు ? ॥ ౧౯

వృత్తియా ? కడుపునింపికొను దేవిరిగొట్టు
కవులనోళ్లను బడి నవయువృత్తి,
రీతియా ? భావాతిరిక్తార్థ విజ్ఞాన
భరితమౌ శుష్క కావ్యములరీతి,

గుణమా? విలక్షణోల్బణ పండితంమన్య
దుర్గ్రాహ్యవాద బంధురగుణంబు,
లసదలంకారంబులా? యపార్థాది సాం
కర్యశోభలె, యలంకారవిధులు
అలవడియెఁ గావ్యరమకు నేఁడబ్బురముగఁ
బూర్వదార్ఢ్యము నశియించెఁ, బోయె బలము,
బక్క-చిక్కిన, దిఁక, మీరు ప్రాజ్ఞులార!
తెండు తెండు, చికిత్స సేయుండు, వేగ ॥ ౧౬

("త్రిలింగ"—రజతోత్సవ సంచిక : 1940)

కృతజ్ఞత

చిత్తూరు మండల — శాస్త్రియోపాధ్యాయ పండిత పరిషత్ సంఘ పంచమ వార్షికోత్సవము—21-12-52 ఆదివారము నాఁడు తిరుపతి పురమున జరుపఁబడినది. సాయంత్రము 2 గంటలకు ఉన్నత పాఠశాలా భవనమున — శ్రీ యం. మొగ్రంరెడ్డి, బి.ఏ., బి.ఇడి.—గారి అగ్రాసనాధిపత్యముక్రింద శ్రీ వేంకటేశ్వరోన్నత పాఠశాలాభవనమున సభ సమావేశమయినది. చిత్తూరు మండల పండిత ప్రముఖులును, మదరాసు, కడప—మున్నగు ప్రాంతములలోని విద్వద్వరులును, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలాంధ్రాధ్యాపకులు పెక్కండ్రును, న్యాయవాదులు, ఉన్నతోద్యోగులు మున్నగు పౌరవరేణ్యులనేకులును సభ నలంకరించిరి. ఆ సభాముఖమున "విద్వత్కవి భూషణ" బిరుదముతోడను, మన్ననలతోడను సత్కరించిన సందర్భమును బురస్కరించికొని కృతజ్ఞతా సూచకముగా నీక్రింది పద్యములు రచించితిని.

దేవా వేంకటశైలరాట్సదన, నీదివ్యప్రభావోన్నతుల్
భావింపన్ గమలాసనాభవదిశాపాలాదులే చాల రిం
తే, వర్ణింపఁగ నింక నాతరమె ? త్వన్నిర్వ్యాజ కారుణ్య దృ
క్ప్రావీణ్యంబున నింతవాఁడనయితిన్, స్వప్రజ్ఞఁ గాదింతకున్॥

నీనెలకొన్న క్షేత్రమున నీదగు సన్నిధిఁ బండితుల్ కవుల్
జ్ఞానధనుల్ హితాగ్రణులు సత్కరుణం బరిషత్ప్రగూర్చి, స
న్మానము పేర నాపయి ఋణంబిటు మోపిరి, దీనిఁ దీర్పగా
నేనె ? యిఁకెన్ని పుట్టువులకైనను నాబరుఁవె పూనుమా॥

తానధికుఁడంచు నెవఁడను ?, 'తాఁడిఁదన్ను
వానిఁ దలఁదన్నువాఁడు లోకానఁగలుగ

నన్నుమించు బుధులెక్కురున్నచోట
సత్కృతులుగాంచు టే సదృష్టంబగాదె॥

'గురుపదోపదా' పద్య రత్నహారము

క. గురునకు గిసవత్కవితా, వరునకు 'నైషధ చరిత్ర' వరసుకృతి సుక్త,
వరునకు వేదాంబుధి హిమ, కరునకుఁ గరుణాకరునకుఁ గై మోడ్పులివే !,

క. వేదం బభి వర్ణించుటె; వేదాన్వయ జనితుఁగూర్చి వివరించుట లీ,
సాదృశ్యమొుదు తెలుఁగుటు, కాదుసుఁడీ ! స్వానుభవము గాననికతనన్,

క. నాగురుఁడవని వచింపఁగ, నే గర్వించెదను గాని నీశిష్యుఁడనం,
నాగరోక్తిగఁ బలుకఁగ, నోగింపను జాతకమ్ము యోగ్యతలేమిన్,

తే. సత్యముగ నీవు పుంరూప శారదాల, లామవే; సందియము లేదు; లాతులెల్లు,
వాకొనిన నేమి? నీమృదు వాక్సుధమ్ము, జడమతిని నేని జంఘాలశాస్త్రి సేయు.,

సీ. 'కౌశిక' నామ విఖ్యాత విమర్శక వ్యాసమ్ము లెవని ధీవైభవమ్ము,
'కుందమాలా' ద్యనే కోద్గ్రంథ నిర్మాణ మెవ్వాని కవితకు హేతుభూత
'మామ్నాయ నిలయ' గ్రంధాగార నిర్మితి కెవ్వాని సరిహిత మేడుగడయు
తెలుఁగుతోటాన నల్లులఁటుల నెవ్వాని పలుకుఁబోకడ పెద్దపంట పండు
నటియు, 'గోమూయి' పేరు తెగురుని శిష్టమార్గదర్శకతఁ యశోమహితు
లయిరి.

అట్టి మద్గురు వమని నేనభినుతింతు నెంతొ వేదము వేంకటకృష్ణ శర్మ.

సీ. చదువు చెప్పుటెగాక సన్మానమ్ముల నేర్పి జీవితమ్మును మార్పుచేసె నెవఁడు.
కవితయందే గాక కడు రాజకీయ వైతన్యమ్ము గల్పించి తనరె నెవఁడు
ఐహికమ్ములెగాక యాముష్మికమ్మును మూలమ్ము బోధింపఁ జాలె
నెవఁడు
శిష్యుఁడే యనిగాక చెలికానివలెఁ జూచి బహువిధమ్ముల సాయపడె
నెవండు

పసితనమ్మున సాహసవాదములను శాంతముగఁ జెప్పి సవరింపఁ జాలెనెవఁడు
వానినుతియింతు వేదాన్వవాయవారిధీందు మద్గురు వేంకట కృష్ణశర్మ.

'రాయలసీమ'యే రతనాల గడ్డని పూనిపల్కఁగ హేతువైనవాఁడు
'రాయలసీమ'యే ప్రాముఖ్య కవుల కాస్థానమంచని పల్కఁదగినవాఁడు
'రాయలసీమ'యే మాయమర్మమ్ములు లేనిదంచని చూపనైనవాఁడు.
'రాయలసీమ'యే గ్రాంథిక భాషకు కాలవాలమ్మనఁ జాలువాఁడు
మఱియు 'రాయలసీమ'యే మాటలందుఁ గాక చేఁతలఁ జూపునాఁ గ్రాలువాఁడు
సకల సద్గుణ సంపత్ప్రశస్తినాఁడు కృష్ణశర్మయె మువ్మాఱికిని నిజమ్ము!

సీ. సాహితీ విద్యార్థిసమితి కెవ్వనియిల్లు పతిలేని విశ్వవిద్యాలయమ్ము
రాజకీయమ్ము నేర్పంగ నెవ్వనియిల్లు ప్రథిత శాసన సభా ప్రాంగణమ్ము
తీఱని సందియాల్ దీర్ప నెవ్వనియిల్లు కొండాడఁ దగినట్టి గురుకులమ్ము
పటుతరాస్తిక్య భావమున కెవ్వనియిల్లు భూయస్త్వమైన దేవాయతనము
తెలుఁగుఁదనమునఁ బసమించు వెలుఁగుఁగాంచి పంటపొలమట్టులుండు నెవ్వాని యిల్లు
కొలుతు నాయింటివాని మద్గురువరేణ్యు నెపుడు వేదము వేంకటకృష్ణశర్మ.

సీ. నిశిత విమర్శనా నిపుణతఁ జాటించి మంచి 'హైకోర్టు' వేయించినావు
శతక వాఙ్మయములో నతిశయమ్ములు చూపి 'పంజాబు మెయిల్'లను పఱచినావు
నేలైన కావేరి 'వాటరు ఫాల్సు' మాదిరి వాగ్విమర్శనల్ జరపినావు
కవితలో బహుముఖ కావ్యముల్ రచియించి 'లైటుహౌసు'ను దలదాఁటినావు
ప్రబలనిష్ణాతసద్భావశబలతను మేటి 'మెట్టారు డా'నుయి మెలఁగినావు
నీమతమ్ము విశాలాంధ్రభూమి సుమ్ము వినుతియిదిగాదు మువ్మాఱికిని నిజమ్ము||

ఆ|| ఒకటి రెండుగావె యోయబ్బ! నీవెన్ని పరమహితులు కృతులు వ్రాసినావు
నీదుకలముగీటు నిద్రాణజగతికి సుత్తివ్రేటు పైన కత్తిపోటు ||

క. కార్వేటి నగరరాణ్ణృప పర్వేందు సభాంగణమునఁ బండితపదవీ
పూర్వయశోనుండితులగు సర్వజ్ఞుల మిమ్ము వినుతి సలుపంగలనే ||

క. గురునినుతించుట ధర్మము గురునినుతించినను బొగడికోలనిగుఁ సభాం
తరమెంచు ద్వంద్వవిజయమె గురుమూర్తి! యార్యసూక్తిఁ గోని
యాడుటగుణ్.

(వైద్యవిద్వాన్) పండిత—నారు నాగనార్య.

పండితాభివందన నవరత్నములు

శ్రీరమణీ మనోహరునిఁ జిన్మయు, వేంకటనాథు భక్తిపెం
పారి మనంబునన్నిలిపి ప్రార్థనసేయుచునుండు బుద్ధివి
స్తారునిఁ బండితోత్తముని సత్కవి వేంకట కృష్ణశర్మ వి
స్తారి యశోవిలాసు నుతి సల్పెద వందన పూర్వకంబుగన్ ||

అల్ల కార్వేటి నగరంబునందు నాఁడు క్ష్మాతలేశుల సంస్థాన సభలలోన
బహుపురాణ విమర్శనా ఘణితి మిగుల వ్యాప్తిఁగాంచెను వేదము వాకకీర్తి ||

అట్టి వేదము వంశమునందుఁ బుట్టె రామయార్యుండు కీర్తి విభ్రాజితుండు
రామదివ్య కథా విధా సామ్రుతాప్తిఁ బ్రజలసంతోషపఱచు పౌరాణికుండు||
ఆంధ్ర వాల్మీకి స్వయముగా నాలకించి. 'రామచంద్రుండె తన చరిత్రను
బుధులకు
జెప్పుచున్నాఁ'—డనుచు మెచ్చి చెప్పెనంట! రామయ సుధీంద్రుఁడెట్టి
పౌరాణికుండో? ||

అట్టి పౌరాణిక కుమారుఁ డగుచు నల్వ గర్భభవునాల్గుమోముల యట్టు, లందుఁ
గీర్తి ఘనుఁడైన వేంకట కృష్ణశర్మ పెద్దకొమరుండు కవులను దిద్దుచుండు.
జననము వేదవంశమున, సఖ్యము పండితులైనవారితో,
ననయము సంస్కృతాంధ్రముల నచ్చపుఁగ్రైత, విశుద్ధనిత్యజీ

వనము, సుబోధకత్వము, శుభస్ఫూర్తిమైన తలంపు, ధర్మదీ
పనమగు శీలసంపదయు భాసిలె, నీయెడ సత్కవీశ్వరా ||

హితులని బంధుజాలమని యెయ్యెడ విందులఁ గూర్చుచుండు నే
మతిప్రియమారు నీకు, రసికాగ్రణివంచును పండితుల్ కవుల్
శ్రుతులకు నింపుగా వినఁగఁ, జొక్కపు నీదు కవిత్వతత్త్వ మెం
చితముగ విందుచుందువు, విశిష్టమతీ కవిలోకశేఖరా ||

'కుందమాల' తెలుంగుసేఁతకు మెచ్చి నోరారంగఁ బొగడె వేటూరిశాస్త్రి,
'ఆంధ్రభామిని' గుణ మత్యద్భుతంబని వచియించె శ్రీపానస్తు స్వామి,
'ఊరుభంగము' తెల్గు నొప్పిదమునుగూర్చి పలికిరి తేఁటగా బుధులు నాఁడు,
'తేనె సోనల'—లోని తీపి నాస్వాదించెఁ గొల్లఁగా సుల్లముపల్లి శర్మ,
ఎన్ని రచనలో ?- మెచ్చినదెందరెందరో బుధాగ్రణులు - లెక్కింప నలవియగునె ?
సతత సారస్వతార్చన సలుపు నీదు మహితగుణశక్తి లోకసన్మాన్యమయ్య ! ||

కలముఁ గదల్చి, సత్యసువికస్వరభావసుగంధధారలం
జిలికి జగద్రహస్యములఁ జెప్పిలు 'తేనె సోన' పల్కులం
బలికిన పండితోత్తమ ! యశోనికళానుధవా ! నమోస్తు ! మీ
సలలిత కావ్యకల్పనము సంస్తుతి చేయఁగఁ జాలువాఁడ నే ? ||

(విద్వాన్) కనుమలూరు శివరామయ్య.

గురుస్తుతి

సర్వసాహిత్యమను వనపుష్పములను సేకరించి, రసంబులపాక మెఱిఁగి
తెలుఁగు ప్రజలకుఁ బంచిన దిట్టవీవు తరమె నిన్ను నుతింప ? మధురవరేణ్య ||
విశ్వభారతి సాహిత్య వీథులందు మిమ్ముఁ గొనియాడి తనచేతి మీఁదు గాఁగ
నాటలాడించుచున్నదయ్యా ! యదృష్ట మన్నమీయదె కృష్ణశర్మ ! నమస్సు ||

సకల విద్యానవద్యోద్యత్సాధుశీలుం డార్యజనతావిధేయుండు నమ్రలయశుండు
నానాభిధేయుం డమితతేజోనిధానుం డయిన వేంకయభట్టు నాల్గవసుతుండు॥

ప్రభుకార్య తత్పరత్వమున నిస్పృహుండై మన్ననలందిన మహితుం డెవండు
సకలపురాణార్థచయ బోధనములచే సభల మెప్పించిన జాణ యెవండు
అర్ధము కోర్కైన నరుదెంచు నతిథుల బూజించి మించిన పుణ్యుం డెవండు
నాస్తియనక పదమింతి నాల్గు రాసిక దానంబుం జేసిన ధన్యుం డెవండు
అట్టి మాన్యుండు సర్వవిద్యాధికుండు, పేరుగలవాండు నెఱవాత విజ్ఞతముండు
న్యాయపథవర్తి యనుకీర్తి నందెనెవండు అతండైదవకొడుకు రామయ్యతండ్రి॥

కలిమి లేములు నిత్యములుగావనుచుం జాట సుఖదుఃఖముల సమచూచె నెవండు.
కడు శత్రుండైనను గష్టంబటన్న చోం గనికరంబునం గాంచి కాచె నెవండు
కొమిడి యుండైన లేశంబు సత్యమ్ముం దప్పక నడచిన ధన్యుం డెవండు.
ఐశ్వర్యమునం దూంగి యాడు వేళలనేనిం బరమాత్మపై భక్తిం బాయం డెవండు
అతండాపంబుగా హితుండ మలగుణుండు రామయాఖ్యుండు దశరథరాముసాటి
అతండు పెండ్లాడె సుగుణగణావలంబ సుబ్బనరసాంబ సన్నుతశుభకదంబ॥

ఏతన్వి యావన మిందిరా సుందరిమై చెలువప్పుపూంత పూచుచుండు
ఏనాతి పతిభక్తికెప్పుడనసూయాది మునిపత్నులెల్లను మోయుచుండు
ఏరామ యతిథి సత్కారంబు నన్నపూర్ణాదేవి యశముం దిరస్కరించు,
ఏకాంత హృదయంబు మాకాంతు పదభక్తి వినయంబులీదక హత్తియుండు
అట్టి గుణధన్య సుబ్బనరసాంబ ప్రీతి రామయాఖ్యునిం జేపట్టె రాముసతిని
బోలు సాధ్వీమతల్లి యా పుణ్యచరిత కొడుకులన్ వేదసముల నల్గురను గాంచె॥

వారిలో జ్యేష్ఠుండు వరిష్ఠభావనముతుండు వేదవంశపయోరాశి విమలవిధుండు
కౌశికసగోత్రవరుండు సత్కార్యనిరతుండు అతండు వేంకటకృష్ణశర్మాఖ్య
బుధుండు॥

వేదశాస్త్రార్థవిదుండయి వెలయు రాఘవార్యుండు, ద్వితీయుండు నరసయాఖ్య
ఘనుండు
మూండవాండతండు; నాల్గవపుత్రుండేను చంద్రశేఖరుండను సామజన హితుండ॥

అందు నా పెదయన్న కామాక్షిసాధ్వీపతిని విద్యల గ్రహియించుమతి భజించు
శిష్యులందే నొకండనై చెలంగు కతన నామవిద్దెలు మిచుల ధన్యతను గాంచె॥

తేనె సోనలు

గుణదోషముల విమర్శనఁ జేయుపట్ల నిర్దాక్షిణ్యముగఁ బల్కు ప్రౌఢిమంటు,
సకలకళావిదులకుఁ జవులుగల్పించి చదువనుత్సాహము గను సకవిత,
నవకవులానంద మవిరళంబుగఁ బొంద నుతుల నిడు నిర్వ్యాజశక్తి,
పాండిత్యమత్తుఁడై పరగువాఁడు నేఁడు వాదంబున జయించు ప్రతిభ వెంప,
నీకుఁ దగును నోర నిజముగా నీకుఁ దగును సకలకళారాధనాసక్తి
చారుతరమూర్తి పండితచక్రవర్తి ప్రథిత నామ కృష్ణశాస్త్రి కవిమూర్తి ||

నవరసాలంకృతులఁ గృతుల్ వ్రాయనిగాని పూర్వకవుల నుతించు
పాడిమిఁ గని
నవ్య భావాలఁ దేలి యాధునిక కవుల మెచ్చుకొనునట్టి మంచితనము నాకు ||

కుకవుల గుండెగాలము సుకవుల కమృతంపు సోనలగు నీ కవితల్
అకలంక నీకు చెల్లెం బ్రకటిత ప్రతిభావశక్తి సంకేతమూర్తి ||

పెద్దసరఫు మొండివాదనఁ దిరుగుపాటు సంగతి విమర్శలకు సింగి గుండా
కాకవుల వ్రాఁతలకును మొండికెత్తు కాడు గుర్తింపఁ జేతి కలముపోటు ||

ఇందిరాదేవి కాపురం బుప్పుటేడని గృహము నచంచలంబగు వృత్తినుండు
నెవ్వనికి ననవద్య వాణీ చరించుచుండు నట్టి నుతికిఁ బ్రణమిల్లుదు నతులభక్తి ||

నేఁడు కేశ్వరు పాదారవింద భక్తిఁ దాల్చి జగము పూజ్యుఁడను విద్యానిధుండు
సద్గుణాఢ్యుండు శిష్య వాత్సల్యుఁడు ధన్యుఁ డతని నమ్మదిని ప్రణుతింతు
నతులభక్తి

క్రొత్త మధుమాస సమయంబుఁ గోయిల సంతసంపు జోకులులిడి చేయుచుంటుఁ గవికోటి
రయిల
నెపుడు కోల్కాని కనుచుండు నెవనికవిత నతనిమన్ననలను స్మరింతు నతులభక్తి ||

తెనుఁగుతల్లిని సంస్కృతజననిఁ గొల్చి యుభయ భాషలఁ బ్రావీణ్య మొందిలలిత
మధుర కావ్యంబు లల్లిన సుధీమణిని నెవ్వఁ డతనినమ్మదిని ప్రణుతింతు
నతులభక్తి ||

సంశయము లెప్పు డడిగిన జాగులేక విసువుగనకింత, విద్యార్థివితతి కొప్పు
తోడ బోధించు సుగుణుతుల్యుఁ డెవ్వఁ డతని మద్గురుఁ బ్రణుతింతు నతులభక్తి॥

ఎవనిమది నవ్యనవనీతమే యనందగు నెవనిపలుకులు నవసుధావృష్టిఁ గురియు
నెవని చేతలు విద్యార్థిహితకరములు నతని మద్గురుఁ బ్రణుతింతు నతులభక్తి॥

బాల్యమది కాదు, లౌకిక పదవి గాదు నాణెమది లేదు కార్వేటినగరి నపుడె
నిలిపెఁ జిరకీర్తి నామ్నాయనిలయ మెవ్వఁ డతని మద్గురుఁ బ్రణుతింతు నతుల
భక్తి॥

ఛాత్రవాత్సల్య! మతిసుగానాత్యతుల్య! ప్రవిమలగుణాగ్రగణ్య!
సత్కవివరేణ్య
కోవిదాంబుజమిత్ర! సద్గుణపవిత్ర! అందికొను మిదె సాష్టాంగ వందనములు॥

భావనాబలయుతుని పుంభావభారతిని, కవిత్వవిలోల ప్రాప్తపదు, గురుని
భావనచరిత్రు దేశసేవాప్రధాను నెంతు వేదము వేంకట కృష్ణశర్మ॥

(విద్వాన్) వేదము చంద్రశేఖరయ్య.

తేనె సోనలు

కొన్ని పత్రికల — అభిప్రాయములు

శ్రీ శర్మగారు భావోద్వేగి. వృత్తములలోను, గేయములలోను కూడ ఈ భావోద్వేగము ప్రస్ఫుటమగుచుండును. కవి రాయలసీమవాడు. అందుచే ఆ సీమను దలంచికొనినప్పుడు పొంగిపోయి రచించిన పద్యములు సానలుదీరిన జాతిరత్నములు. — నిర్దుష్టమైన భాష — అనర్ఘమైన భావాలో రుచులూరించు కవిత వీరిది. కవిత్వము, భాషయు సహృదయానందకరమై యున్నది.

—కృష్ణా పత్రిక (14-2-1953)

ఈ కవి కుంజరుడు "రాయలసీమ రాళ్లసీమ" అను పాతమాటను గెంటిబుచ్చి "రతనాలసీమ" అను నూతనపుమాటను దేటపఱచినవారు. వీరి కవితాసుమకోశము తేనెసోనల రూపములో ప్రవహించుచున్నది. — "ప్రతి పద్యరసోదయము" అన్నను వాడికి వీరి "తేనె సోనలు" సాటిలేని రాచబాట. కవి — "కోమలిప్రజ్ఞః ప్రాజ్ఞః సంభావ్యమానః" || — అనాంద దమునిసింపజేయుదురు. ఈ లక్షణము లే సుహాకవియందుంటే చక్రవర్తి గారియున్నవో యొక్క పాకీ మహాకోశమాధుర్యంబును చవిచూచి నామెందుగఁగలరు. వీరి సహృతోముఖ పాండిత్యమునకు "తేనె సోనలు" — చక్కని కోశము. వేంకట కృష్ణశర్మ గారు సాహిత్యలోకసామ్రాజ్యమున కవులనుటను నారాయణచరితే తాత్పర్యములు

—కిన్నెర (ఫిబ్రవరి 1953)

శ్రీ వేదము వేంకటకృష్ణశర్మ గారు సుప్రసిద్ధ పండితులు. కవివతంసులు. మహాగ్రంథకర్తలు. సంస్కృతాంధ్రములందు వైదుష్యము చేగాక, చక్కగా రచనలు సాగించు నేర్పు నైపుణ్యము అలవఱచుకొనిన దిట్టలు. ఆంగ్లములోగూడ వీరికి మంచి ప్రవేశము కలదు. వీరు ఆంధ్రానువాదము నొనర్చుటలో సమర్థులని యిదివఱకే వెలుగించియున్నారు. ఈ తేనె సోనల ప్రకటనమున సత్కవులలో ఎన్నదగినవారని ప్రతిష్ఠ గడించుకొన్నారు.

—త్రిలింగ (2-3-1953)

"తేనెసోనలు" — అన్న గ్రంథనామం సార్థకంగావుంది. ఈ ఖండ కావ్య సంపుటంలో జాతీయ భావస్ఫూర్తి కాలంగా ఉన్న గేయ, పద్యరచనలు చాలావున్నయ్.

—ఆంధ్ర పత్రిక (22-3-1953)

PRINTED AT
SAYANAS PRINTERS
MOUNT ROAD
MADRAS-2

